CAT ప్రిపరేషన్‌లో నో ఛాయిస్

ప్రకాష్ రాజ్‌పుత్
అసిస్టెంట్ కోర్సు డైరెక్టర్,
క్యాట్, టైమ్

గ్రాడ్యుయేషన్ (మెడిసిన్ మినహా)ఆఖరు ఏడాది చదువుతున్న విద్యార్థులందరినీ ఆకట్టుకునే పరీక్షల్లో కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్)ఒకటి. దేశవ్యాప్తంగా ఉన్న పదమూడు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం)ల్లో మేనేజ్‌మెంట్‌లో చేరడానికి ఉద్దేశించిన ఎంట్రెన్స్ ఇది. క్యాట్ పర్సంటైల్ ఆధారంగా అభ్యర్థులను షార్ట్‌లిస్టు చేసి ఆయా ఐఐఎంలు – గ్రూప్‌డిస్కషన్, రిటెన్ ఎబిలిటీ (రాతతో సామర్థ్యం), పర్సనల్ ఇంటర్వ్యూ కోసం పిలుస్తాయి. తద్వారా తాము అందించే కోర్సుల్లో తుది ప్రవేశానికి అర్హత కల్పిస్తాయి. 2013-15 ప్రవేశాలకు సంబంధించి ఒక్కటి మినహా తతిమా ఐఐఎంలన్నీ గ్రూప్ డిస్కషన్స్‌కు బదులుగా రాతకు సంబంధించిన సామర్థ్య పరీక్ష (రిటెన్ ఎబిలిటీ టెస్ట్)ను ఆధారంగా చేసుకున్నాయి.

వాస్తవానికి క్యాట్‌ని ఐఐఎంలు రొటేషన్ పద్ధతిలో నిర్వహిస్తూ ఉంటాయి. ఈ సంవత్సరం ఆ పరీక్షను నిర్వహించే అవకాశం ఐఐఎం ఇండోర్‌కు లభించింది. ఈ ఏడాది మరో 115 సీట్లు పెరిగాయి. దాంతో ఈ బిజినెస్ స్కూళ్ళలో లభించే సీట్ల సంఖ్య 33356 పెరిగింది. ఏటా రమారమి రెండు లక్షల మంది విద్యార్థులు క్యాట్ రాస్తుండగా ఈ ఏడాది వారి సంఖ్య ఇంకా పెరగవచ్చని భావిస్తున్నారు.

ఐఐఎంలకు తోడు మరో 125 బిజినెస్ స్కూళ్ళు, క్యాట్‌లో సాధించిన ర్యాంకు ఆధారంగా ప్రవేశం కల్పిస్తున్నాయి. అయితే, వీటిలో చేరాలనుకునేవారు దేనికదిగా ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఐఐఎం మారిదిగా ప్రవేశ సమయంలో ఒకే దరఖాస్తు చేసుకునే వీలు ఉండదు.

క్యాట్ పరీక్ష రాసేందుకు అభ్యర్థులు సెప్టెంబర్ 26లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. నిర్దేశిత యాక్సిస్ బ్యాంక్ బ్రాంచ్‌ల నుంచి సంబంధిత ఓచర్లను పొందవచ్చు. వాటికి సంబంధించిన సమాచారం www.cat2013.iimidr.ac.in or www.pro-metric.com. వెబ్‌సైట్ల నుంచి పొందవచ్చు. ఐఐఎంల నుంచి నేరుగా కూడా వాటిని కొనుగోలు చేసే సదుపాయం ఉంది.

గత ఏడాదితో పోల్చుకుంటే ఈ సంవత్సరం నిర్వహించే క్యాట్‌లో ఎలాంటి మార్పులు లేవు. క్యాట్‌లో రెండు విభాగాలు ఉంటాయి. క్వాంటిటేటివ్ ఎబిలిటీ అండ్ డేటా ఇంటర్‌ప్రెటేషన్ మొదటి సెక్షన్లో ఉంటుంది. వెర్బల్ ఎబిలిటీ అండ్ లాజికల్ రీజనింగ్ రెండో సెక్షన్లో ఉంటుంది. పరీక్ష కాలవ్యవధి 140 నిమిషాలు. ఒక్కో సెక్షన్‌కు 70 నిమిషాలు కేటాయించారు. ప్రతి విభాగంలో 30 ప్రశ్నలు ఉం టాయి. ఒక సెక్షన్ పూర్తయిన తరవాత మరొకటి రాయాలి. రెండో విభాగం రాస్తున్నప్పుడు మొదటి సెక్షన్‌కి వెళ్ళే వీలు ఉండదు.

CAT 2013 Important Dates

- Notification Date: 28 July, 2013
- Sale of CAT Vouchers: 5 August to 26 September, 2013
- CAT Registration: 5 August to 26 September, 2013
- Computer Based Test Dates: 16 October to 11 November, 2013
- Results: 14 January, 2013

క్యాట్‌కి రమారమి 75 రోజుల వ్యవధి ఉంది. ప్రస్తుతం మీ ప్రిపరేషన్ స్థాయి ఏమిటి అన్న మొదట అంచనాకు రావాలి. పరీక్ష నాటికి ఏ స్థాయికి ఎదగాలన్నది తేల్చుకోవాలి. వర్బ్రాలెస్ స్థాయి తేలటానికి గీటు రాయి మోడల్ టెస్ట్. ఇప్పటివరకు మోడల్ టెస్టులు రాయకుండే వెంటనే ఆ పని మొదలుపెట్టండి. పరీక్ష రాస్తే మీ ప్రిపరేషన్ ఏ స్థాయిలో ఉన్నది తెలుస్తుంది. రెండు సెక్షన్లూ రాయాలి. క్వాంటిటేటివ్ ఎబిలిటీ(క్యుఎ), వెర్బల్ ఎబిలిటీ(వీఎ), డేటా ఇంటర్‌ప్రెటేషన్(డిఐ), లాజికల్ రీజనింగ్ (ఎల్‌ఆర్) – నాలుగూ రాయాల్సి ఉంటుంది. ప్రిపరేషన్‌కు సంబంధించి ఇప్పటి ఒక అంచనాకు రాగలిగితే, కింద వాటి నుంచి అనుమైన సూచనలు పాటించవచ్చు.

1. దిస్ట్ పేపర్లు ఎక్కువగా రాయాలి: ఇప్పటివరకు యల్నించిన ప్రశ్నలు ఏయే చాప్టర్ల నుంచి వచ్చాయన్న విషయమై దృష్టి సారించండి. ఆక్యురసీ (కచ్చితత్వం) 75 శాతానికి తక్కువగా ఉన్న టాపిక్స్ నుంచి కఠినం, కఠినాతి కఠినంగా ఉండే ప్రశ్న లను ఎంపిక చేసుకుని సాల్వ్ చేయడం మొదలు పెట్టండి. ఏ టాపిక్‌నూ విడిచిపెట్టవద్దు. ఈ విషయంలో చాలా స్పష్టంగా ఉండండి. వివిధ స్లాట్లుగా పరీక్షను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏ టాపిక్‌ను విడిచిపెట్టే అవకాశం ఉండదు. అందువల్ల అభ్య ర్థులు ప్రతి టాపిక్‌నీ ప్రిపరేషన్‌లో భాగంగా టచ్ చేయా ల్సిందే.

2. ప్రతి ఏరియాకు నిర్దేశిత లక్ష్యం: క్యాట్‌లో అడిగే ప్రతి ఏరియా ప్రిపరేషన్ పూర్తి కోసం నిర్దుష్టంగా లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలి. ఉదాహరణకు వెర్బల్ ఎబిలిటీ తీసుకుంటే ఒక రోజుకు ఆయా ఏరియాల నుంచి కొన్ని ఎక్స్‌ర్సైజులను సంఖ్యాపరంగా పూర్తి చేసేయాలని అనుకోవాలి. లేదంటే సేరాగ్రాఫ్‌లోని కొన్ని తరహాలకు చెందినవి కావచ్చు. సేరాగ్రాఫ్స్‌లో సేరా జంబుల్స్, సేరా పూర్తి, సేరా సంక్షిప్తం కావచ్చు. రాసున్న మూడు రోజులూ గ్రామర్ (వ్యాకరణం)పై దృష్టి సారించవచ్చు. అన్ని ప్రామాణిక మోడల్స్ కంప్లీట్ చేయవచ్చు. ఇంకేదైనా మీకు తోచినట్టు వినూత్నంగా కూడా ప్లాన్ చేసుకోవచ్చు. ఒకాబులరీ తీసుకుంటే, ప్రస్తుతం సంబంధిత టాపిక్‌లో మీ స్థాయి ఏమిటి అన్నది తెలుసుకోవాలి. దాని ఆధారంగా టార్గెట్ ప్లాన్ చేసుకుని, రియల్ టైమ్ ప్రాతిపదికన ప్రోగ్రస్‌ని ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలి.

3. అంచనాలో భాగంగా ఒక ఏరియాలో వీక్‌గా ఉన్నట్టు తేలిందని అనుకుందాం. అప్పుడు మిగతా ఏరియాలతో సమానంగా అయ్యేందుకు రాబోయే ఇరవై రోజులనూ నిర్దేశించుకోండి. టాపిక్ లేదంటే ప్రతేకించి ఒక ప్రశ్న ప్రాతిపదికగా ప్లానింగ్ చాలా జాగ్రత్తగా చేసుకోవాలి. ప్రతి సబ్జెక్టులోనూ ఈ డివిజన్ ఉండాలి. ఈ రెండిటీ దృష్టిలో పెట్టుకుని ప్లానింగ్ జరగాలి. ఉదాహరణకు క్వాంటిటేటివ్ ఎబిలిటీ తీసుకుంటే అర్థమెటిక్, నంబర్స్, జామెట్రీ అండ్ మెన్సురేషన్, ఆల్జీబ్రా, మోడర్న్ మేథ్స్... వీటికి సమయం ప్రత్యేకించుకోవాలి. వాటిలో ఏది మీకు అత్యంత సులువుగా ఉంటుందన్న విషయంలో నిజాయతీగా అంచనా వేసుకోవాలి. ఎందులో బలంగా ఉన్నామన్నది తెలుసుకోవాలి. కష్టం – బాగా కష్టం అన్న పద్ధతిలో సాగాలి. నిజానికి బాగా కష్టంగా ఉన్న ప్రాబ్లెమ్స్‌ని, ఎప్పుడు చేసినా తప్పులు బాగా వస్తున్న వాటిని వదిలిపెట్టాలని ఎక్కువ మంది చూస్తారు. అలాంటి వాటి విషయంలో ఒక పని చేయాలి. సంబంధిత బేసిక్ ప్రాబ్లెమ్స్‌తో మొదలుపెట్టాలి. అక్కడ్నించి కష్టంగా ఉన్న వాటి వరకు అన్ని ప్రాబ్లెమ్స్ సాల్వ్ చేసుకుంటూ వెళ్ళాలి. పద్ధతిగా ఈ ప్రక్రియ సాగితే పని సలువ అవుతుంది.

4. క్యాట్ ఒక్కటే రాస్తే, మంచి ఫలితం రాకపోతే ఎలా అన్న ఆందోళన ఉంటుంది. అందుకోసమని ఒకటి రెండు టెస్టులు అదనంగా రాయండి. అవి కూడా కనీసం బిజినెస్ స్కూళ్ళలో ప్రవేశానికి ఉద్దేశించినవే అయి ఉండాలి. అలాంటప్పుడు ఒత్తిడి గణనీయంగా తగ్గుతుంది.

5. ఎక్కువ దరఖాస్తులు పెట్టుకోవాలి. అంటే పది కాలేజీలకు దరఖాస్తు చేయాలని అనుకున్నప్పుడు, కనీసం అయిదారు మీ ర్యాంకుకు మించిన వాటిని ఎంపిక చేసుకోండి. మిగిలిన వాటిని ర్యాంకు కంటే తక్కువ వచ్చే వాటిని చూసుకుంటే. ఒక ర్యాంకుకు పక్కాగా ఏ కాలేజీ రావచ్చున్న అంచనా ఆధారంగా ఈ ఎగువ, దిగువ ప్రాధాన్యం ఉండాలి. ఇదో సేఫ్టీ నెట్

ప్రిపరేషన్ ఇప్పటికిప్పుడు ఆరంభిస్తే..

క్యాట్ కోసం ప్రిపరేషన్ ఇప్పటికిప్పుడు ప్రారంభిస్తున్న పక్షంలో కింది సూచనలు పాటించడం మంచిది. టాప్ పర్సంటైల్ రేంజ్‌కి చేరలేమని భావించినప్పుడు ప్రిపరేషన్ ఇలా ఉండే బాగుంటుంది.

1. క్యాట్ కాకుండా అంటే సిమ్యాట్, టిస్, ఎన్‌మ్యాట్, ఐబిశాట్ తదితరాల పరీక్ష విధానాన్ని ముందుగా చూడాలి. చాలా పరీక్షలతో పోల్చుకుంటే వీటిల్లో అడిగిన ప్రశ్నలు ఏమంత కష్టం కావన్న విషయం తెలుస్తుంది. వీటిలో చాల పరీక్షలు క్యాట్ తరవాత జరుగుతాయి. అందువల్ల ఇప్పటికిప్పుడు ఆరంభించినప్పటికీ ప్రిపరేషన్ కోసం కావాల్సినంత సమయం ఉంటుంది.

2. సెక్టోరియల్ ప్రోగ్రామ్స్‌ని ఆఫర్ చేసే ఇన్‌స్టిట్యూట్‌లకు తక్కువ సంఖ్యలో దరఖాస్తులు వస్తాయి. రెగ్యులర్ పరీక్షతో వాటితో పోల్చుకుంటే తక్కువ స్థాయిలో ఉంటాయి. సెలక్షన్ ప్రాసెస్ కూడా క్యాట్ కంటే సులువుగా ఉంటుంది. అలాంటివి మంచి ఫలితాలను ఇస్తాయి.

మేనేజ్‌మెంట్ గురు ఐఐఎం

ఎజిసి, జిసిఎ, సిఎజి.... ఇదంతా కొద్దిగా తికమకగా అనిపించవచ్చు. దేశంలోనే మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 'గురు' అనదగ్గ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం)ల విషయానికి వచ్చినప్పుడు ఇది నిజమే అని చెప్పక తప్పదు. దేశవ్యాప్తంగా కొత్తవాటితో కలిపి పదమూడు ఐఐఎంలు ఉన్నాయి. వాటిలో ఏవి ప్రధానం అన్న విషయానికి వచ్చేటప్పటికి అహ్మదాబాద్ (ఎ), బెంగుళూరు (బి), కలకత్తా (సి) మాత్రమే ముందువరసలో ఉంటాయి. పరిగణనలోకి తీసుకునే ప్రమాణాల దృష్ట్యా ఆర్డర్ మారవచ్చు. అంతే తప్ప మరొకటి వీటి మధ్యకు దాదాపుగా దూసుకురాదు. చాలా సంవత్సరాలుగా జరిగిన కృషి, ఉన్నత విద్యా సంస్థగా మలిచేందుకు ఎంచుకున్న పద్ధతులు వాటికి ఆ స్థాయిని తీసుకువచ్చాయనడం సందేహం లేదు.

ఎ అహ్మదాబాద్

బి బెంగుళూరు

సి కలకత్తా

సమస్యను వివరించి, పరిష్కారం చెప్పాలని అడగడం ఒక పద్ధతి. సమస్య వివరణకు తోడు పరిష్కారమూ బోధించడం మరో పద్ధతి. మొదటి పద్ధతితో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. భవిష్యత్తు నాయకులుగా ఎదుగుతారు. రెండో పద్ధతిలో ఎప్పటికీ వినే వ్యక్తులుగా మిగిలిపోతారు. ఆలోచనలు మృగ్యమవుతాయి. మొదటి పద్ధతిని మన దేశంలోని ఐఐఎం (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్)లు ఎంచుకున్నాయి. అందుకే అవి అంతర్జాతీయ బిజినెస్ స్కూళ్ళుగా ఎదుగుతున్నాయి.

మలబార్ గోల్డ్ అధినేత ఒక సారి పాతికేయుల సమావేశంలో తమ సంస్థ టర్నోవర్‌ని రెట్టింపు చేస్తున్నట్టు ప్రకటించారు. వెంటనే, అంతటి ప్రొఫెషనలిజం (వృత్తి నైపుణ్యం) మీకుందా అన్న ప్రశ్న ఆయనకు ఎదురైంది. ఐఐఎం కోజికోడ్ మా కోసం ప్రత్యేకంగా ఒక బ్యాచ్‌ని అందిస్తోందని, వారి మేనేజీరియల్ నైపుణ్యంతో తమ సంస్థ టర్నోవర్‌ని రెట్టింపు చేయనున్నామని అధినేత వివరించారు. ఇదొక్కటి చాలు, ఆర్థిక, నిర్వహణ వ్యవహారాల్లో ఐఐఎంలు ఎంతటి ప్రభావాన్ని చూపుతున్నాయో అర్థం చేసుకోవడానికి!

- ఐఐఎం, అహ్మదాబాద్: పిజిపి, పిజిపి–ఎబిఎం, వెబ్‌సైట్: www.iimahd.emet.in
- ఐఐఎం, బెంగళూరు: పిజిపి, పిజిపి–ఇఎం అండ్ పిజిపిఎంఎం, వెబ్‌సైట్: www.iimb.emet.in
- ఐఐఎం, కోల్‌కతా: పిజిపి, పిజిఎంఎం అండ్ పిజిపి–పిజిఎంఎం, వెబ్‌సైట్: www.iimcal.ac.in
- ఐఐఎం, ఇండోర్: పిజిపి అండ్ ఇపిజిపి, వెబ్‌సైట్: www.iimidr.ac.in
- ఐఐఎం, కాశీపూర్: పిజిపి అండ్ ఇపిజిపి, వెబ్‌సైట్: www.iimkashipur.ac.in
- ఐఐఎం, ఖోజికోడ్: పిజిపి, వెబ్‌సైట్: www.iimk.ac.in
- ఐఐఎం, లక్నో: పిజిపి అండ్ పిజిపి–ఎబిఎం, వెబ్‌సైట్:www.iiml.ac.in
- ఐఐఎం, రాయ్‌పూర్: పిజిపి అండ్ పిజిపిఎడ్యుఇ, వెబ్‌సైట్: www.immraipur.ac.in
- ఐఐఎం, రాంచి: పిజిపిఎంఅండ్ పిజిపిహ్ఎన్‌ఆర్‌ఎం, వెబ్‌సైట్:www.iimranchi.ac.in
- ఐఐఎం, రోతక్: పిజిపి, వెబ్‌సైట్:www.iimrohtak.ac.in
- ఆర్‌జిఐఐఎం, షిల్లాంగ్: పిజిపి, వెబ్‌సైట్: www.iimshillong.in
- ఐఐఎం, తిరుచిరాపల్లి: పిజిపి అండ్ పిజిపిబిఎం, వెబ్‌సైట్: www.iimtrichy.ac.in
- ఐఐఎం, ఉదయ్‌పూర్: పిజిపి, వెబ్‌సైట్: www.iimu.ac.in

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (అహ్మదాబాద్)

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజులు. వినూత్న ఆలోచనలు పురి విప్పుతున్న కాలమది. సరిగ్గా అప్పట్లో అంటే, గత శతాబ్దిలో అదీ అరవైలో పురుడు పోసుకున్న మేనేజ్‌మెంట్ విద్యాసంస్థ అహ్మదాబాద్ లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్. డాక్టర్ విక్రమ్ సారాభాయ్, కస్తూర్‌భాయ్ లాల్‌భాయ్, నాటి గుజరాత్ ముఖ్యమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా మరికొంత మంది ఆలోచనపరులు కలిసి ఈ సంస్థకు ప్రాణం పోశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తోడు స్థానిక పారిశ్రామికవేత్తలు, ఫోర్డ్ ఫౌండేషన్, హార్వర్డ్ బిజినెస్ స్కూల్ కలసి ప్రభుత్వ సంస్థ బాగస్వామ్యంలో సంస్థను ఆరంభించారు. ప్రభుత్వ జోక్యం లేని, సంప్రదాయ యూనివర్సిటీలకు భిన్నం గా సొసైటీ చట్టం కింద ఈ ఐఐఎం ఏర్పాటైంది. 'ఎకానమిస్ట్' ఇటీవలి కాలంలో ప్రపంచ స్థాయిలో నిర్వహించిన ర్యాంకింగ్స్‌లో 56వ స్థానం అందుకుంది. ఆరంభమైన తొలి రోజుల నుంచీ ర్యాంకింగ్స్ స్థానం పొందుతూనే ఉంది. మన దేశ స్థాయిలో ఈ సంస్థ ఎప్పుడూ మొదటి మూడు స్థానాల్లో ఏదో ఒకటి కైవసం చేసుకుంటూనే ఉంటుంది. యురోపియన్ క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ సిస్టమ్ అక్రెడిషన్‌ను 2008 లో పొందింది. మన దేశంలో ఆ అవార్డు పొందిన తొలి బిజినెస్ స్కూల్ ఇదే. అత్యున్నత స్థాయి మేనేజీరియల్ నైపుణ్యం కలిగిన యువతను సమాజానికి అందించాలనే లక్ష్యంతో సంస్థ పనిచేస్తోంది. సంబంధిత విద్య, శిక్షణలో ఎప్పటికప్పుడు కొత్త పుంతలు తొక్కుతూనే ఉంది. ఏటా 800 మంది విద్యార్థులు ఈ సంస్థలో చదువుతూ ఉంటారు. మరో 1500 మంది ఎగ్జిక్యూటివ్‌లు వివిధ కోర్సులను చేస్తూ ఉంటారు. పిహెచ్‌డి కలిగి ఉన్న 84 మంది సభ్యుల ఫ్యాకల్టీ ఉంది. 23 దేశాలకు చెందిన 60 బిజినెస్ స్కూళ్ళతో భాగస్వామ్యం ఉంది. గడచిన అయిదేళ్ళలో పెద్ద సంఖ్యలో మేనేజ్‌మెంట్ పుస్తకాలను ప్రచురించింది. సుదీర్ఘ కాలవ్యవధి కలిగిన అయిదు కోర్సులను నిర్వహిస్తోంది. క్యాంపస్ రిక్రూట్‌మెంట్ కోసం 150 సంస్థలు క్రమంతప్పకుండా వస్తుంటాయి. సుమారు ఇరవై వేల మందితో పటిష్టమైన అలూమ్నీ ఉంది.

ఆరంభించిన తొలిదశకంలో సంస్థాగతంగా నిలదొక్కుకునే ప్రయత్నం చేసింది. బోధన, పరిశోధన తదితరాల్లో పటిష్టపడే ప్రయత్నం చేసింది. డెబ్బుయ్ దశకంలో గుర్తింపు పొందడం ఆరంభించింది. ఫ్యాకల్టీని ఇతర కార్యకలాపాలను పెంచుకుంది. సరికొత్త మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను ఆరంభించింది. ఎనభైల్లో ప్రీమియర్ సంస్థగా ఎదిగింది. ఫాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను మొదలు పెట్టింది. తొంబయ్యో దశకంలో ఐటి తదితరాలను సమకూర్చుకుంది. ఆసియాలోని అయిదు పెద్ద బిజినెస్ స్కూళ్ళలో ఒకటిగా ఎదిగింది. ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లకు శ్రీకారం చుట్టింది. అంతర్జాతీయీకరణ, పురోగతి పర్యాయ పదాలుగా మార్చుకుంది. అక్కడినుంచి ఇక వెనుదిరిగి చూసుకోలేదు.

ఇతర ఐఐఎంలతోపాటు మేనేజ్‌మెంట్‌లోనూ సరికొత్త కోర్సులనూ ఆరంభించింది. అగ్రిబిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సుకు సంబంధించి మన దేశంలోనే ప్రముఖంగా చెప్పుకొనే వాటిలో ఐఐఎం అహ్మదాబాద్ ఒకటి. కేస్ స్టడీకి ఇక్కడ ప్రాధాన్యం ఇస్తారు. తరగతి గదికి రావడానికి ముందే వివిధ కేసులను విద్యార్థులు అధ్యయనం చేయాల్సి ఉంటుంది. వాటిపై తరగతి గదిలో చర్చకు అవకాశం ఇస్తారు. అత్యుత్తమ పరిశ్రామికలర్నింటితో క్రోడీకరిస్తారు. తద్వారా నాయకత్వ నైపుణ్యాలు అలవడేలా చూస్తారు. విస్తృత అధ్యయనం ప్రాతిపదికగా ఇక్కడి స్టడీ యావత్తు ఉంటుంది. ప్రాక్టికల్ ఎక్స్‌పీరియన్స్‌కు ఇచ్చే ప్రాధాన్యం సరేసరి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (బెంగుళూరు)

భారత దేశ సాంకేతిక రాజధానిగా పేరొందిన బెంగుళూరులో ఏర్పాటైన సంస్థ ఇది. వంద ఎకరాల క్యాంపస్‌లో రాతి కట్టడాల్లో భవనాలు ఉన్నాయి. చుట్టూ మంచి ఉద్యానవనాలతో అందంగా ఉంటుంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, పరిశోధనలతో వృత్తి నైపుణ్య కార్యక్రమాలు ఇక్కడ సాగుతుంటాయి. ఐటి మొదలుకుని కన్జూమర్ ప్రొడక్ట్ కంపెనీల వరకు వైవిధ్యం కలిగిన వలు సంస్థలతో సంబంధ బాంధవ్యాలను నెరుపుతోంది. ఫలితంగా విలువైన సమాచారం అందుతోంది. దాన్నంతటినీ కలగలిపి, అకడమిక్ విద్యను పటిష్టపర్చుకుంటూ దూసుకువెళుతోంది. తద్వారా ఒనగూరు సంబంధించి ఈ సంస్థను హబ్‌గా పేర్కొంటారు. ఆయా కోర్సుల్లోకి భిన్నత్వం కలిగిన విద్యార్థులను ఎంపిక చేసుకోవడం ఇక్కడ రివాజుగా మారింది. దాంతో ఒకరి అభిప్రాయాలను మరొకరు పంచుకునే వీలుంటుంది. క్లాస్ రూమ్ టీచింగ్‌కు ఇది అదనపు ప్రయోజనం. ఉత్తర అమెరికా, యూరప్, ఆస్ట్రేలియాకు చెందిన పలు యూనివర్సిటీల భాగస్వామ్యంతో స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తోంది. వీటన్నింటితో పరిపూర్ణమైన ఇక్కడి శిక్షణ అనంతరం వెళ్ళే విద్యార్థులు మార్కెట్లో తప్పక రాణిస్తారని చెప్పవచ్చు.

విద్యార్థి సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ఇక్కడి కరికులమ్ ఉంటుంది. తున్న ప్రాక్టికల్ పరిజ్ఞానం ఇక్కడి అకడమిక్ వాతావరణాన్ని పరిపుష్టం చేస్తోంది. 1973లో ఆరంభమైన నాటి నుంచి దూసుకుపోవడమే లక్ష్యంగా ఈ సంస్థ ప్రస్థానం కొనసాగుతోంది. మేనేజీరియల్ విద్య, పరిశోధన పరంగా అత్యున్నత స్థాయికి వెళుతోంది. సమగ్రత, పరివర్తన, వినూత్న పద్ధతుల్లో విద్యతో భవిష్యత్తు నాయకులను తీర్చిదిద్దడం లక్ష్యంగా సంస్థ కొనసాగుతోంది. అన్నింట్లో మాదిరిగానే మేనేజ్‌మెంట్‌లో ప్రతిష్టాత్మకమైన పీజీ ప్రోగ్రామ్‌ని అందిస్తోంది. దానికి తోడు ఎంటర్‌ప్రైజ్ మేనేజ్‌మెంట్, పబ్లిక్ పాలసీ అండ్ మేనేజ్‌మెంట్ కూడా ఆఫర్ చేస్తోంది. ఎగ్జిక్యూటివ్‌ల కోసం అలాగే పరిశోధన కార్యక్రమాలు సరేసరి. ఈ ప్రోగ్రామ్‌లన్నింటికీ పరిశ్రమలలో మంచి రేటింగ్ ఉంది. ఈ సంస్థ అందించే ఇంటర్నేషనల్ మాస్టర్స్ ప్రోగ్రామ్ ఇన్ ప్రాక్టీసింగ్ మేనేజ్‌మెంట్ పూర్తి స్థాయిలో అంతర్జాతీయ కోర్సు. జెనెవా, బ్రిటన్ దేశాలకు చెందిన మేనేజ్‌మెంట్ సంస్థల భాగస్వామ్యం కోర్సులో ఉంది. నూతనత్వం, పారిశ్రామిక భాగస్వామ్యానికి క్రీడలకూ ప్రాధాన్యం ఇస్తారు. ప్రభుత్వేతర సంస్థలు, బిజినెస్ లీడర్లతో ఇంటరాక్షన్ ఉంటుంది. వివిధ రంగాల్లో ఆరితేరిన వ్యక్తులతో కార్యక్రమాలు నిరంతరం ఉంటాయి. వారంతా తరుచూ క్యాంపస్‌ను సందర్శిస్తూ ఉంటారు. హాస్టల్‌లో సింగిల్ రూమ్ అకామిడేషన్‌ను కల్పిస్తారు. పరిపుష్టమైన డేటాబేస్, పుస్తకాలతో మంచి లైబ్రరీ ఉంది. క్యాంపస్ యావత్తు వైఫై, ప్రింటర్ సదుపాయం ఉన్నాయి.

పీజీ ప్రోగ్రామ్‌లో ప్రదానమైనది మేనేజ్‌మెంట్‌లో పిజిపి. మేనేజీరియల్ నైపుణ్యాలు సామర్థ్యాల పెంపునకు ఉద్దేశించిన కోర్సు. అంతర్జాతీయ స్థాయిలో మంచి పొజిషన్లు పొందేందుకు అనువుగా ఈ కోర్సును తీర్చిదిద్దారు. సాఫ్ట్‌వేర్‌గా హబ్ కావడంతో ప్రత్యేకించి ఆ రంగంలో ఎంటర్‌ప్రైజ్ మేనేజ్‌మెంట్ కోసం మరొకటి తీర్చిదిద్దారు. అమెరికన్ యూనివర్సిటీతో కలిసి 'పబ్లిక్ పాలసీ మేనేజ్‌మెంట్' కోర్సును నిర్వహిస్తోంది. ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ కూడా ఉంది.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (కలకత్తా)

అహ్మదాబాద్‌తో పాటు ఆదే రోజుల్లో ఏర్పాటైన సంస్థ ఇది. భారత, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు, ఆల్ఫ్రెడ్ పి.స్లోన్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఎంఐటి), ఫోర్డ్ ఫౌండేషన్, ఇండియన్ ఇండస్ట్రీ తదితరాలు ఈ సంస్థ స్థాపనలో పాలుపంచుకున్నాయి. 1961 నవంబర్‌లో ఏర్పాటైంది. నాణ్యత కలిగిన మేనేజ్ మెంట్ విద్యను అందించే విద్యాసంస్థగా అనతికాలంలోనే ప్రపంచ ఖ్యాతినార్జించింది. పీజీ, డాక్టోరల్ ప్రోగ్రామ్‌ల్లో వృత్తి నైపుణ్యానికి ప్రాధాన్యం కల్పించింది. ఆసియాలోనే అత్యున్నత స్థాయి బిజినెస్ స్కూల్‌గా పేరొందింది. 'రెసిడెన్షియల్ ఎక్స్‌పీరియన్స్'ని ఇక్కడి సంస్థ్యతిగా చెప్పుకోవచ్చు. టీమ్ వర్క్ మాత్రమే కాకుండా జీవితాంత సంబంధాలకు ఇది పునాదిగా పేర్కొంటారు. జనరల్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన కోర్ కరికులమ్‌కు తోడు అడ్వాన్స్‌డ్ ఎలక్టివ్‌లు, సెమినార్లు కలిసి స్టడీ ఉంటుంది. ఇక్కడి అధ్యాపకులు వ్యక్తిగత శ్రద్ధ చూపడం ద్వారా తమ విద్యార్థులలో వృత్తికి నిబద్ధమయ్యేలా తర్ఫీదు ఇస్తారు.

ఇక్కడి కోర్ ప్రోగ్రామ్, అదే మేనేజ్‌మెంట్‌లో పీజీకి ఆసియాలోనే మంచి పేరుంది. కరికులమ్, కంటెంట్‌లో భిన్నత్వానికి తద్వారా సమగ్రతకు వీలు కల్పిస్తారు. రానున్న కాలంలో సమర్థ మేనేజర్లుగా వ్యవహరించే అవకాశం తమ విద్యార్థులకు ఉండేలా చూస్తారు. మేనేజ్‌మెంట్‌లో అత్యున్నత స్థాయి స్కూల్లన్నీ ఒకరకంగా ఈ సంస్థ పురిటిగడ్డగా వెబుతుంటారు.

తప్పనిసరి క్రెడిట్ కోర్సులు, రెండు ఏడాది కోర్సు మధ్యలో ఇండస్ట్రీ ట్రైనింగ్ కోర్సులో భాగం. అంతర్జాతీయ మేనేజీరియల్ అవసరాలకు అనుగుణంగా కోర్సులో గణాత్మక మెరుగుదల ఉంటుంది. అకౌంటింగ్, ఫైనాన్స్, మార్కెటింగ్, ఆపరేషన్స్, మేనేజ్‌మెంట్ వంటి వాటిల్లో నిర్దేశిత నైపుణ్యాలను అలవరుస్తారు. సౌలభ్యాలు (ఫ్లెక్సిబిలిటీ) ఉన్నప్పటికీ కోర్ అంశాల విషయంలో ఎక్కడా రాజీ పడరు. ఆయా టాపిక్స్‌లో లోతైన పరిజ్ఞానం అందిపుచ్చుకునేందుకు విద్యార్థులకు ఫాకల్టీ పర్యవేక్షణలో టెర్మ్ పేపర్లు కూడా ఉంటాయి. కంప్యూటర్ ఎయిడెడ్ మేనేజ్‌మెంట్‌పై దృష్టిసారిస్తూ కూడా ఒక కోర్సు ఉంది. బీహేవియరల్ సైన్సెస్, ఎకానమిక్స్ తదితర అంశాల్లో పరి శోధనకూ ఇక్కడ అవకాశం కల్పిస్తున్నారు. ఫైనాన్స్ లాబ్స్, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ పాలసీ వంటివి క్యాంపస్‌లో ఉన్న అదనపు సౌబగులుగా పేర్కొనవచ్చు.

– ముద్దిపట్ల మణి